

# చిలక్క - జాంపండు

ఐ.వి.యస్. అచ్యుతవల్లి

వెంకటమ్మ ఇంకా చీకటి వుండగానే లేచింది. నాలుగున్నర కూడా అవలేదు. మసీదులో ముల్లా 'అల్లాహో అక్బర్' అంటూ ఎలుగెత్తి ప్రార్థిస్తున్నాడు. వెంకటమ్మ మనస్సు చాలా ఆహ్లాదంగా వుంది. నాలుగు ఎండు కొబ్బరి దొక్కలు, రెండు సరుగుడు పుల్లలు తెచ్చి నీళ్ళకి పొయ్యి అంటించింది. రాగి బిందె నిండుగా నీళ్ళు తోడుకుని తెచ్చి పొయ్యి మీద పెట్టింది. నిమ్మకాయంత వెన్నపూస తీసుకుని మొహానికి, చేతులకి రాసుకుంది. చాయ పసుపు, పెసరపిండి, కొంచెం మంచి గంధం పొడరు కలిపి, పలచగా ముఖానికి నలుగుపెట్టింది. ఆమెది ఒత్తయిన జుట్టు. కాని భుజాలని దాటదు, కురచగా వుంటుంది. వెంకటమ్మ తండ్రి తెలుగు మాస్టారుగా పనిచేసేవారు. వెంకటమ్మ చిన్నప్పట్నుంచి తెలుగు ప్రబంధాలన్నీ కంఠోపాఠంగా చదివించి. అందులో నాయికల సౌందర్యపోషణ గురించిన వర్ణనలన్నీ ఆమెకి మనస్సులో నాటుకున్నాయి. సోమేశం పచ్చగా, పొడుగ్గా వుంటాడు. నొక్కు-నొక్కుల క్రాపింగ్. మధ్య పాపిడి తీస్తాడు. నలభయి ఎకరాల భూకామందు. డబ్బు, స్వంత డాబాయిల్లు వున్నాయి. నాయకుడి లక్షణాలు చాలా వున్నాయి. వెంకటమ్మ అతనికి స్వయంగా మేనమామకూతురు అవటంనించి ఆదీకాక అతని తల్లి వెంకటమ్మతల్లికి అవసాన దశలో మాట ఇవ్వటంవించి అతనికి వెంకటమ్మ భార్యకాక తప్పలేదు. పెళ్ళయి పదిహేనేళ్ళు అయినా వెంకటమ్మ తల్లికాలేదు. ఆ కారణంచేత అత్తగారు అస్తమానూ తిడుతూ వుంటుంది. వెంకటమ్మకి ఉడుకుమోత్తనం ఎక్కువ. అందులో తిట్టేది కావాలని కోడల్ని చేసుకున్న మేనత్త అవటం!

"నన్నేం చేయమంటావు! నీ కొడుకు ఒక్క రోజన్నా నాతో సరిగ్గా మాట్లాడడు కదా! ఇదేమన్నా భారత కాలమా ఏ సూర్యుడ్నో చంద్రుడ్నో ప్రార్థించితే బుడుగు బుడుగు పిల్లలు పుట్టేయడానికి! నీ కొడుక్కి బుద్ధి చెప్పుకోలేవు! నన్నంటావు!" అంటూ ఎదురుదాడి చేస్తుంది. చక్కగా తీరిగ్గా సౌందర్య పోషణ చేయటంతో ఇరవయి ఎనిమిదేళ్ళ వెంకటమ్మ నిగనిగ లాడుతూ చిలక కొరకని జామపండులా వుంటుంది. ఎదురింట్లో కరణం గారి మేనల్లుడు సోమేశం కలకత్తానించి వొచ్చేడు. అరముగ్గిన జామపండు మీద అతని కళ్ళు పడ్డాయి. నోరూరింది. కళ్ళు కలిపాడు. మాట కలిపాడు. అన్ని అచ్చటలూ ముచ్చటలూ తీరాయి. తృప్తిగా కలకత్తా వెళ్ళాడు. విలేజ్ బ్యూటీ అందించిన అమరసుఖం అతను మరవలేదు. "నీకేదయినా 'తేడాపాడా' వస్తే కాకితో కబురు పంపు! వచ్చి వాల్తాను. నిన్ను సుఖపెట్టడం నా బాధ్యత అనుకుంటాను...." అని హామీ ఇచ్చేడు. వెంకటమ్మ.... "గొడ్రాలు" బిరుదు ఇంక నాలుగు నెల్లో తప్పిపోతుంది. అత్తగారు ప్రేమ ఆత్మీయత ఒలకపోస్తుంది. ఇరుగు పొరుగు వేడి వేడి వంటకాలు తెచ్చి సూడిగాలు పెడుతున్నారు. సోమేశం ఆ రోజు రాత్రి ఇంట్లోనే పడుకున్నాడు. అతనికి ఇంట్లో పడుకుంటే నిద్రపట్టదు. మోటారుసైకిలెక్కి పట్నానికి వెళ్ళి రెండో ఆట సినిమా చూసి "మ" సేవించి. తనకు నచ్చిన "మ"తో "మమ" అనుకుని తెల్లవారి ఏ నాలుగింటికో ఇల్లుచేరి స్నానం చేసి, వేడివేడి ఫలహారాలు కాఫీ సేవించి తెల్లవారిఎనిమిదిదాకా ముసుగుతన్ని విశ్రాంతి తీసుకోవటం అలవాటు. ఆ

రోజు రాత్రి ఆ అలవాటుకి స్వస్తిచెప్పాడు. భార్యని పట్టుకుని "ఇదెలా జరిగింది?" అని కిగాడు కోపంగా.

"నన్ను నిలదీస్తారెందుకు. మీ అమ్మ గారిని అడగండి" అంది బింకంగా.

అమ్మనీ అడిగాడు శాంతంగానే. ఆమె ముసి ముసిగా నవ్వింది.

"ఇన్నాళ్ళకి దానిని దేముడు కరుణించాడు. మన వంశం నిలబడింది. పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకురా బజ్జీగా" అంది ఆవిడ.

ఆనందంగా, నిండుగా తిరుగుతున్న భార్యని చూసినకొద్దీ చూడబుద్ధి పుడుతోంది సోమేశానికి. వెంకటమ్మకూ అహ్లాదంగానే వుంది.

"వచ్చిన సంసారం పాడుచేసుకోవద్దు" అన్నాడు ఒకసారి కామేశం.

'ఇంత చల్లని నీడ ఎందుకు వదులుకుంటాను విష్కారణంగా! నా భర్తకి వచ్చిన లోటు ఏముంది? సరిగ్గా చూడక కానీ....' అనుకుంది వెంకటమ్మ. అత్తగారూ, భర్తా చూపుతున్న ఆదరణలో తల మునకలై పోతూంది వెంకటమ్మ! ఒకొక్కరి రోగానికి ఒకొక్క రకం మందు!

---




ఆనందరావు ఈ మధ్యనే ముచ్చటపడి ఫ్రిజ్ కొనుక్కున్నాడు. అతడు పొత్తిగా మాంసాహారిగాని, అల్కాహాలికుడుగాని కాకపోవడం చేత అందులో ఏవుంచాలో తెలీక, కంటికి కనిపించిన తోటకూర కట్టలని, పాల ప్యాకెట్టుని పెట్టి బావురుమంటున్న ఫ్రిజ్ నోరుని మూయిస్తున్నాడు.

రెండు వీధుల కవతలగా అందుబాటులో వుంటున్న అతడి బావగారు బాబూరావు గారు (తెలివితేటల్లో బృహస్పతికి బాబులాటి వాడు) ఫ్రిజ్ కొన్నాడని తెల్సి, చూడటానికని వచ్చి, పరిస్థితినాకళింపు చేసుకుని, మహత్తరమైన సాయంకాలపు భోజన పథకాన్నాలోచించేడు.

ఆ మర్నాడే పదరు బాబూరావు పెద్ద మార్కెట్టుకెళ్ళి వారం పదిరోజులకి సరిపడ కూరలు తెచ్చి, అవి పాడైపోకుండా బావమరిది ఫ్రిజ్‌లో భద్రపరిచాడు. అక్కడ నించి ప్రతి సాయంత్రం ఫ్రిజ్‌లో నుంచి కూరలని "డ్రా" చెయ్యటానికని భార్యా సమేతంగా వారింటికెళ్ళటం, కబుర్లు చెబుతూనే ఆ కూరని భార్యచేత అక్కడే తిరగమూతలో పడేయించడం, అటు పిమ్మట వండిన కూర అనహ్యంగా ఏం తీసుకుపోతామన్చెప్పి అక్కడే ఎంగిలి పడిపోవటం!

కొద్దిరోజు లనంతరం, ఆనందరావు ముచ్చటపడి కొనుక్కున్న ఫ్రిజ్‌ని ప్రక్క వీధిలో వుంటున్న తన బావమరిది అయినటువంటి కేశవమూర్తికి వాయిదా పద్ధతిలో ఇచ్చేసి, తనూ వారంరోజులకి సరిపడ కూరలని ఒక్కసారే కొనటం ప్రారంభించేడట!

—శంకరమంచి పార్థసారథి

---


# వనిత

స్త్రీ జన మాసపత్రిక

సెప్టెంబర్ ('84) సంచికలో

**వంటల పోటీ-2 లో**
గెలుపొందిన వంటలతో మరో పోటీ

**విజయనగరం జిల్లా విశేషాలు**
ఇది మన రాష్ట్రం శీర్షికలో

**మంగళగిరి**
'మనదేవాలయాలు' శీర్షికలో

**'ఇవీ మా సమస్యలు'**
పురుషులకు కొత్త శీర్షిక ప్రారంభం

**ఒలింపిక్స్‌లో మన వనితలు**
'క్రీడారంగం'లో ముఖపత్ర వ్యాసం

ఇంకా
మిమ్మల్ని అలరిస్తున్న నశేషనవల-'స్వయంసిద్ధ' (అరెకపూడి కౌసల్యాదేవి), గాయత్రి (పెదపూడి రాజ్యలక్ష్మిదేవి), 'స్వయంవరం' (ఎమ్. భానుప్రియ), రెండు కథలు: నంధ్యారాగం, రెండు (నాల్గు) వారాలు, పదహారేళ్ళ వయసులో, వర్షచిత్రంలో అర్జున్ అవార్డు గ్రహీత శకుంతల, ముగ్గులు, బామ్మగారిపేజీ, మాటల కొలువు, యూరోప్ పర్యటన విశేషాలతో పాటుగా మీరు మెచ్చే, మీకు నచ్చే మరిన్ని శీర్షికలతో వెలువడింది.

విడిప్రతి: రూ. 2-50 సం॥ర చందా: రూ. 30-00

వివరాలకు: విజయ బుక్ హౌస్, చందమామ బిల్డింగ్స్, వడపళని, మద్రాసు-600 026